నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం31
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# సివిల్ తగాదాల్లో ప్రజలకు రక్ష ఎవరు...?

### -సివిల్ కేసుల్లో పోలీసులకు జోక్యం చేసుకునే అధికారం ఉందా..?

### - సివిల్ కేసుల్లో పోలీసుల పరిధి ఏమిటి..?





**నెల్లూరు (మేజర్ న్యూస్)**చట్టాల పట్ల అవగాహన సమాజంలో లేదు. చట్టాలు ఉల్లంఘన జరుగుతున్న ఎవరికి ఏమి తెలిట్లలేదు సివిల్ కేసుల్లో పోలీసులు ప్రమేయం ఉండరాదని చట్టాలు ఉన్నపటికీ డబ్బు ఉన్నవారితో పలుకుబడి ఉన్నవారితో పోలీసులు చేతులు కలిపి సివిల్ తగదాల్లో తలదూర్చడం జరుగుతుంది . ముఖ్యంగాఇద్దరు వ్యక్తుల మధ్య ఏర్పడిన సివిల్ వివాదాలు చాలా సందర్భాల్లో పోలీసులు పరిష్కరిస్తుంటారు. నిజానికి పోలీసువారికి ఆ అధికారం ఉందా? లేదా అని చాలామంది ప్రజలు తెలియదు కొన్ని కేసుల్లో పోలీసులు డబ్బు ఉన్నవారి తరుపున, పలుకుబడి ఉన్నవారి చేరి ప్రజలను భయపట్టి పోలీసు స్టేషన్లో సివిల్ తగాదాల్లో తల దుర్చి సెటిల్మెంట్స్ చెతుంటారు. కొంతమంది నిజాయితీ పరులైన పోలీసులు చట్టబద్ధంగా తమపని తాము చేసుకొని వెళ్తుంటే కొంత మంది అక్రమార్కులకు కొమ్ము కాస్తూ సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు.

**సివిల్ తగదాల్లో పోలీసులు కలుగజేసుకున్నపుడు పౌరులకు హక్కులేమున్నాయి..... ? కోర్టులు కల్పిస్తున్న రక్షణ ఏమిటి.....? తెలుసుకుందాం......**

చట్టాన్ని కాపాడటానికి, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూసేందుకు పోలీసులకు పూర్తి అధికారాలున్నాయి. అయినప్పటికీ సివిల్ కేసులను విచారించే అధికారం వారికి లేదు. చట్టంలో పోలీసులు విచారించదగ్గ కేసు అని చెప్తేనే పోలీసులకు దాన్ని నమోదు చేసి విచారించే అధికారం ఉంటుంది. కొన్ని నేరాల్లో పోలీసులకు విచారణ అర్హత ఉండదు. ఇలాంటి కేసుల్లో విచారణ చేయడానికి, ఎవర్నైనా అదుపులోకి తీసుకుని ప్రశ్నించేందుకు వీలు ఉండదు. ఏవి విచారణార్హం, ఏవి కావు అనేది నేర స్మృతి జాబితాలోనే చెప్పారు.

**సివిల్ తగాదాలు....**

వివాహ సంబంధమైన నేరాలు, అంటే వరకట్న వేధింపులు లాంటివి సంబంధిత వ్యక్తుల ఫిర్యాదు పైనే నమోదు చేయాలి. తప్పుడు సాక్ష్యం లాంటి నేరాల్లో అయితే ప్రభుత్వం, కోర్టు లేదా అధికారుల అనుమతి అవసరం ఉంటుంది. రాష్ట్రపతి, గవర్నర్లకు వారి పదవీకాలంలో సివిల్, క్రిమినల్ కేసుల నుంచి, అరెస్టుల నుంచి పూర్తి మినహాయింపు ఉంటుంది.

**సివిల్ కేసుల విషయంలో పోలీసుల జోక్యం సరికాదు......**

సివిల్ కేసుల్లో అంటే ఆస్తి, వ్యాపారం లాంటి తగాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోరాదని కోర్టు తీర్పులున్నాయి, ఆదేశాలున్నాయి. సివిల్ తాగదాల్ని క్రిమినల్ కేసులుగా చిత్రీకరించి వాటిపై పోలీసు దర్యాప్తు కోసం మేజిస్ట్రేట్ నుంచి ఉత్తర్వులు పొందడం, అరెస్టు భయం చూపి రాజీలు కుదుర్చుకోవడం, కబ్జాలు చేయడం, అవతలి వారి పత్రాలు, సాక్ష్యాలు సేకరించడం, దౌర్జన్యంచేయడం లాంటివి వ్యవస్థలోని చీకటి కోణం జరుగుతున్నాయి.

**సివిల్ కేసుల విషయాల్లో జ్యోకం చేసుకొనకుండా పిర్యాదు.....**

పోలీసులు దర్యాప్తుల పేరుతో కోర్టులు ఇచ్చే ఆదేశాలు దుర్వినియోగం కాకుండా ఇలాంటి కేసుల్లో దర్యాప్తు పై ఆదేశాలు ఇవ్వడానికి మేజిస్ట్రేట్ సరైన కారణాలు చెప్పాల్సిందేనని సుప్రీంకోర్టు ఓ తీర్పులో వెల్లడించింది.వాస్తవాలకు భిన్నంగా ఫిర్యాదు చేస్తే అది నిలవదు. కాబట్టి, కేసు నమోదు కోసం మీరు ఒత్తిళ్లకు లొంగవద్దు. మీ ఫిర్యాదు రాతపూర్వకంగా ఇచ్చినప్పుడు దానిలో తిరస్కరించే అధికారం పోలీసులకు లేదు. ఒకవేళ తిరస్కరిస్తే వెంటనే, మీరు ఎస్పీ లేదా కమీషనర్ ను కలిసి ఫిర్యాదు చేయండి. వీలు కాకపోతే మీ ఫిర్యాదులను పోస్ట్ ఆఫీసు రిజిస్టర్ పోస్ట్ ద్వారా కూడా పంపవచ్చు.వీటిన్నికంటే ఉత్తమ మార్గం సంబంధిత మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు దాఖలు చేసి తగు ఉత్తర్వులు పొందటం. కోర్టు ఉత్తర్వులు వచ్చినప్పుడు పోలీసులు దర్యాప్తు చేపట్టి, నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ నివేదిక మీకు వ్యతిరేకంగా వచ్చినా మీరు బాధ పడక్కర్లేదు. మీరు లాయరు ద్వారా తగు దరఖాస్తు పెట్టుకుని, కేసును నడిపించవచ్చు. చెప్పాలంటే, దాని వల్ల కేసు పూర్తిగా మీ నియంత్రణ లో ఉంటుంది. పోలీసులపై ఒత్తిడి తెచ్చి నీరు గార్చే అవకాశం ఉండదాని న్యాయవాది ఆంజనేయులు తెలియజేశారు.

**కోర్టు పెట్డింగ్ ఉన్న కేసుల్లో పోలీసులు జోక్యం చేసుకుంటే ఏమి చేయాలి.....**

కోర్టులో సివిల్ దావాలు పెండింగ్ ఉన్నగాని సంబంధిత ఆస్తుల విషయంలో పోలీసులతో భయపెడితే సంబంధిత పోలీసు ఆపిసర్ మీద సంబంధిత దావా దారుడు ఎస్పీ లేదా కమీషనర్ ను కలిసి ఫిర్యాదు చేయండి. మీకు వీలు కాకపోతే మీ ఫిర్యాదులను పోస్ట్ ఆఫీసు రిజిస్టర్ పోస్ట్ ద్వారా కూడా పంపవచ్చు. సంబంధిత దావాలో ఇంజక్షన్ ఆర్డర్ ఉంటే పోలీసువారు కూడా కోర్టు ధిక్కరణ కింద నెరస్తులుగా పరిగణించడం జరుగుతుంది.

**జస్టిస్ డెలివరీ సిస్టమ్ లోపం.....**

మనదేశంలో జస్టిస్ డెలివరీ సిస్టమ్ త్వరగా అందకపోవడం వలన డబ్బు ఉన్నవారు, పలుకుబడి ఉన్నవారు పోలీసులతో అప్రోచ్ అవుతున్నారు. మరికొందరు పెద్ద పెద్ద నగరాల్లో అండర్వల్డ్ ఆక్టివిటీసు ప్రోత్సయించడానికి ప్రధాన కారణముగా చెప్పవచ్చు కోర్టుకు వెళ్ళితే తీర్పురావడానికి 10 నుంచి 20 సంవత్సరాలు పడుతుంది. అందుకు ప్రజలు దాదాలను గుండాలను కలసి తమ ఇండ్లను కలిచేయించుకోవడానికి అండర్వల్డ్ డాన్లను ప్రోత్సహితున్నారు.

## జూన్ 2లోగా కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లను జూన్ 2లోగా పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ అధికారులకు సూచించారు. గురువారం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో కౌంటింగ్ అరేంజ్మెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో బారికేడింగ్ ఏర్పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు, నిరంతరం విద్యుత్ సరఫరా, వాహనాల పార్కింగ్, తాగునీరు, భోజన వసతి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు, మీడియా వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, నెల్లూరు సిటీ రిటర్నింగ్ అధికారి వికాస్, కోవూరు, నెల్లూరు రూరల్ రిటర్నింగ్ అధికారులు సేదు మాధవన్, మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, నుడా వీసీ బాపిరెడ్డి, డిఆర్ఓ లవన్న, అడిషనల్ కమిషనర్ శర్మద, ఎస్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశల పల్లకిలో హై లెవెల్ కెనాల్

### -చిరకాల స్వప్నం నెరవేరే దెన్నటికో

### -నిర్మాణ పనులకై ఎదురుతెన్నులు



**అనంతసాగరం (మేజర్ న్యూస్ )**మెట్ట ప్రాంత మండలాలకు సాగు త్రాగు నీరు అందించాలన్నదే ప్రాజెక్ట్ మహా సంకల్పం. భూ సేకరణలో జాప్యం, నిధుల కొరత, నిర్మాణాలకు అడుగడుగున అడ్డంకులుగా మారాయి. గుత్తేదారు ఆలస్యం, ప్రభుత్వాల అలసత్వం రైతాంగ ఆశలపై నిట్టూర్పులనే మిగిల్చిన వైనం. ఆత్మకూరు ఉదయగిరి సెగ్మెంట్లలోని దుర్భిక్ష కరువు ప్రాంతాల కడగండ్లను సోమశిల జలాలతో కడ తీర్చాలనిది హై లెవెల్ లిఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. ఏప్రిల్ 1, 2013 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశు క అప్పటి ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి

మిగతా 2లో

## అక్రమంగా తరలిస్తున్న నగదు, బంగారం

### -కావలి రూరల్ సి. ఐ. శ్రీనివాస రావు




**కావలి( మేజర్ న్యూస్)**కావలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి ముసునూరు టోల్ ప్లాజా దగ్గర వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఒక కారులో అక్రమంగా తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన తిప్పన సుమతి ,ఎర్రడ్ల తేజశ్రీ, షేక్ పరివిన్, దూరి యాదమ్మ, బంటు శివమ్మ అను ఐదు మంది మహిళలు అక్రమంగా బంగారాన్ని కొనుగోలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర%శీ% నల్గొండ జిల్లా మిర్యాలగూడ నుండి చెన్నై కు బస్సు మార్గంలో వెళ్తుండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న నగదు 1, 61,49,500 రూపాయలు

మిగతా 2లో

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## అక్రమంగా తరలిస్తున్న నగదు, బంగారం

నగదు ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.దీనికి సంబంధించిన వారి వద్ద ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ఆ వ్యక్తులను పోలీసులు అడగగా ఎలాంటి ఆధారాలు లేవని చెప్పడంతో వారిని మధ్యవర్తుల సమక్షంలోఅరెస్టు చేసి అదుపులోకి తీసుకొని కావలి రూరల్ పోలీస్టేషన్ కి తరలించారు. అదేవిధంగా చెన్నై నుండి ఒంగోలుకు చెందిన బిట్రా. మోహన్ కుమార్ విజయవాడకు పగిళ్ల ప్రభాకర్ అని ఇద్దరు వ్యక్తులు కోటి రూపాయలు విలువచేసే 1497.4 10 గ్రాముల బంగారు బిస్కెట్లను చెన్నై నుండి మిర్యాలగూడ కు కారు నంబర్ %టూ05 ఖీు%0946 నంబర్ గల కారులో అక్రమంగా తీసుకుపోతుండగా కావలి ముసునూరు టోల్ ప్లాజా వద్ద వాడిని పట్టుకొని అరెస్టు చేశారు. అనంతరం కావలి ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు . ఇంత భారీ మొత్తంలో బంగారు నగదు స్వాధీనం చేసుకోవడం కావలి పట్టణంలో సంచలనం గా మారింది.

## పాఠశాల ప్రారంభం నాటికి విద్యా కానుక కిట్లు పంపిణీ చేయాలి.

### ఆత్మకూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి గోపాల్.



కలువాయి, (మేజర్ న్యూస్ ) మే 30 : మండలకేంద్రంలోని బివిఎన్ఆర్ జడ్పి హైస్కూల్ లో ఉన్న విద్యా కానుక స్టాక్ పాయింట్ ను ఆత్మకూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి (డివైఈవో ) గోపాల్ గురువారం సందర్శించి సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం నాటికే విద్యా కానుక కిట్లు పాఠశాలల కు పంపిణీ చేయాలని సూచించారు.సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వాహకులతో నిర్వహిస్తున్న సమావేశంలో ఆత్మకూరు డివైఈవో మాట్లాడుతూ నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు పోషకాహార%శీ% అందే విధంగా, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నందు అధిక సంఖ్యలో నమోదు కాబడే విధంగా, చేరిన విద్యార్థులు, ప్రతిరోజు హాజరయ్యే విధంగా100% హాజరు శాతం పెంచే విధంగా మధ్యాహ్న భోజనం పీఎం పోషణ్ మెనూ ప్రకారం అందించి విద్యార్థులను ఆరోగ్యవంతంగా ఉంచేందుకు మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆరోగ్య పరిశుభ్రత పై అవగాహన కలిగి, వంట చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బాలకృష్ణారెడ్డి, శేషగిరిరావు, సీఆర్ఎంటి నాగేశ్వరరావు,సీఆర్ఎంటి లు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ అడ్వాన్స్డ్ పరీక్షలు

నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్) ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిశాయని ఆర్ఐఓ శ్రీనివాసులు తెలిపారు మొదటి సంవత్సరం కెమిస్ట్రీ కామర్స్ పరీక్షలు ఉదయం ప్రశాంతంగా జరుగగా మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 8421 మందికి గాను 7861 మంది విద్యార్థులు హాజరైనారు ఒకేషనల్ విద్యార్థులు 250 మందికి గాను 184 మంది విద్యార్థులు హాజరయ్యారు మధ్యాహ్నం రెండవ సంవత్సరం కెమిస్ట్రీ కామర్స్ పరీక్షలు నిర్వహించగా జనరల్ విద్యార్థులు 1264 మందికి గాను 1174 మంది విద్యార్థులు హాజరైనారని వోకేషనల్ విద్యార్థులు 88 మందికి గాను 74 మంది విద్యార్థులు హాజరైనారని ఆయన ఒక ప్రకటన తెలిపారు చివరి రోజు ఆర్ఐఓ 3 కేంద్రాలను డివి ఈవో నాలుగు కేంద్రాలను స్క్వాడ్ 30 కేంద్రాలను మొత్తం 37 కేంద్రాలలో విజిట్ చేయడం జరిగిందని ఆర్ఐఓ శ్రీనివాసులు ఒకప్రకటన లోతెలిపారు

# ఆశల పల్లకిలో హై లెవెల్ కెనాల్

పనులకు శంకుస్థాపన చేశారు.అట్టహాస శిలాఫలక ఏర్పాటు తో కరువు పీడిత ప్రాంత రైతాంగం ఆనందోత్సాహం పొందారు. అయితే ఆ తరువాత కొన్ని సంవత్సరాల వరకు భూ సేకరణ కొనసాగింది. క్రమంలో అటవీ, రెవిన్యూ భూమి,వాటి పరిహార చెల్లింపులు ప్రారంభ పనులకు తీవ్ర కాలయాపన జరిగింది.రెండు దశలలో విడతల వారీగా నిధుల మంజూరు తో పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులు సంకల్పించారు. తొలిగా 853 కోట్ల రూపాయల ప్రతిపాదిత వ్యయం కాగా, తదుపరి ఫేజ్ 2 క్రింద 648 కోట్ల రూపాయల నిధుల కేటాయింపులు జరిగాయి. మొత్తం కెనాల్ ప్రాజెక్ట్ నిర్మాణానికి 5320 ఎకరాల అవసరం కాగా 2690 ఎకరాలను మాత్రమే భూసేకరణ జరిగింది. సోమశిల ప్రాజెక్టు వద్ద ఉత్తర కాలువతో అనుసంధానిస్తూ భారీ పంప్ హౌస్ ను నిర్మించారు. భాగంగా ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గంలోని ముఖ్యంగా నాలుగు మండలాలకు సంబంధించి 90 వేల ఎకరాల కు సాగునీరు అందించాలి. అంతేకాక ఆ మండలాలకు చెందిన 58 రెవెన్యూ గ్రామ పరిధిలోని 2.5 లక్షల ప్రజలకు త్రాగునీరు అందించాలి. మొత్తం ప్రాజెక్ట్ లో భాగంగా మొదటి దశలో 5 మినీ రిజర్వాయర్లను, రెండవ దశలో అదనంగా మరో రెండింటిని నిర్మించాల్సి ఉంది.సోమశిల నుండి భారీ పైపు లైన్ ద్వారా ఐదు టీఎంసీల నీటిని తరలించి రిజర్వాయర్లకు నింపుకుని ఉదయగిరి వరకు గల నీటి ఎద్దడి ప్రాంతాలకు తరలించాలన్నది ఉద్దేశం. అయితే కార్యాచరణ, నిర్మాణాత్మక కొనసాగింపు విషయంలో అనేక అవాంతరాలు నేటికీ అడ్డుగోడ లా నిలుస్తున్నాయి.భూ సేకరణలో పరిహార చెల్లింపులు దశలవారీగా జరుగుతూ ఉండటం. కోల్పోయిన రైతులు ప్రభుత్వం నష్టాన్ని ఇచ్చేవరకు పనులు చేపట్ట రాదని భీష్మించుకుని కూర్చోవడం జరుగుతూ వచ్చింది. గతంలో భూసేకరణ కు చుక్కల భూమి తీవ్ర ఆటంకంగా ఉండేది ప్రస్తుతం ఆ విషయంలో సమస్య లేకపోవడం ఓ అనుకూల పరిస్థితిగా చెప్పవచ్చు. నిధుల కొరతతో సదరు గుత్తేదారునికి సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం పనుల పురోగతికి విఘాతం కలిగించేలా చేసింది.సోమశిల ప్రాజెక్టు నుంచి పీకే పాడు వరకు గ్రావిటీ ద్వారా నీటి తరలింపు అక్కడ పంప్ హౌస్ ఏర్పాటు. అటు నుంచి నీటిని మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి కి తరలించి అక్కడ ఏర్పాటుచేసిన మినీ బ్యాలెన్స్ రిజర్వార్లోకి పంపి. అటు నుంచి పొంగూరు, ఇసుకపల్లి, పెగళ్లపాడు, కంప సముద్రం, గుండె మడగల ఇలా మర్రిపాడు, వింజమూరు ఏఎస్పేట మండలాల్లోని పలు కరువు ప్రాంతాలను అనుసంధానం చేస్తూ పూర్తిస్థాయి నిర్మాణ పనులు జరగాల్సి ఉంది. అయితే ఈ తరహాలో సోమశిల జలాలను తరలించే క్రమంలో భూ నైసర్గిక స్వరూపాన్ని బట్టి ప్రతికూల పరిస్థితులు మెండుగా ఉన్నాయి. అయినప్పటికీ లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతి ద్వారా జలాలను మెట్టప్రాంతాలకు తరలించి రైతాంగ చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాలన్న దృఢ సంకల్పం ఆ తరువాత ఏ ప్రభుత్వ యంత్రాంగంలోను కానరాని పరిస్థితి. ఇలా మెగా సంస్థ పదేళ్లలో పూర్తి చేయాల్సిన ఈ ప్రాజెక్టు పనులు నేటికీ 58 శాతానికి మించి జరగలేదు. కాలయాపన నేపథ్యంలో తొలిగా ప్రతిపాదించిన వ్యయం కు నేడు అదనంగా పెరిగిన మెటీరియల్ ధరల క్రమంలో రెండు రెట్లు అదనంగా వెచ్చించాల్సిన



పరిస్థితి నెలకొని ఉంది.

**హై లెవెల్ పూర్తి పై ఆనం హామీ......**

సోమశిల జలాలను మెట్ట ప్రాంతాలకు తరలించి సాగు, త్రాగునీటి ఎద్దడి లేకుండా చేస్తానని గతంలో తాను ప్రారంభించిన పనులను మరలా ఎమ్మెల్యేగా గెలిచాక ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం లో జరిగిన ప్రతి ఎన్నికల ప్రచారంలో ఆనం సంజీవరెడ్డి హై లెవెల్ కెనాల్ పనులను పున ప్రారంభిస్తానని ఆనం రామనారాయణరెడ్డి పలుమార్లు హామీ ఇస్తూ వచ్చారు. వాస్తవ పరిస్థితులను గమనిస్తే ఈ ప్రాజెక్టు ప్రతిపాదనకు, అప్పటి ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నుంచి నిధుల మంజూరు, ఫేస్ వన్ క్రింద పనుల అనుమతికి కాంగ్రెస్ మంత్రిగా ఉండిన ఆనం పాత్ర కీలకమనే చెప్పాలి. ఆ తరువాత మర్రిపాడు లో అప్పటి వైఎస్ఆర్సిపి పార్టీ ఐటీ మంత్రిగా మేకపాటి గౌతంరెడ్డి వర్చువల్ కార్యక్రమం ఫేస్ 2 క్రింద మరికొన్ని ప్రాంతాలకు లబ్ధి చేకూరేలా ఈ ప్రాజెక్టు డిజైన్ ను మార్చి శంకుస్థాపన చేశారు. అయితే ఆ పనులు ప్రారంభానికి నోచుకున్న దాఖలాలే లేవు.

**శిధిలాస్థితిలో భారీ పరికరాలు......**

ఈ మహోన్నత ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రముఖ కంపెనీ అయిన మెగా సంస్థ నిర్మాణ పనులను చేజిక్కించుకుంది. సోమశిల వద్ద భారీ పంప్ హౌస్ ను ఏర్పాటు చేసింది. అత్యధిక మెగా కెపాసిటీ కలిగిన జనరేటర్ లను,మోటార్లను, ఒక్కసారిగా రెండు టీఎంసీల నీటిని పంపిణీ చేయగల భారీ ఐరన్ పైపులను సిద్ధం చేసింది. నేడు గతంలో నిర్మించిన ప్రతి భారీ నిర్మాణాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఐరన్ పరికరాలు తుప్పు పట్టి ముళ్ళ చెట్ల నడుమ దినంగా పడి ఉన్నాయి .కొన్ని చిన్న తరహా పరికరాలు దొంగలపాలు అయ్యాయి.హై లెవెల్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మర్రిపాడు మండలానికి ఎక్కువ శాతం లబ్ధి చేకూరే అవకాశం ఉంది. అలాగే మరో కరువు మండలమైన వింజమూరుకు ఓ వరం కానున్నది.చెంతనే సోమశిల జలాశయం ఉన్నప్పటికీ సాగు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న మెట్ట గ్రామాల ఇక్కట్లు తీరనున్నాయి.మొత్తానికి నాలుగు కరువు పీడిత మండలాలకు ఈ ప్రాజెక్టు సస్యశ్యామలం చేయనున్నది.

# కౌంటింగ్ రోజున డ్రోన్లు ఎగరవేయడం నిషేధం

### -4న ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్

### - ప్రజలు, రాజకీయ నేతలు పోలీసులకు సహకరించాలి

### -జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ సూచన

నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)కౌంటింగ్ రోజున ప్రియదర్శిని కాలేజీ పరిసరాలలోడ్రోన్లు ఎగరవేయడం నిషేధమని జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూకౌంటింగ్ రోజున కౌంటింగ్ సెంటర్ అయిన ప్రియదర్శిని కాలేజీ చుట్టుపక్కల పరిసరాలను రెడ్ జోన్ గా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.రెడ్ జోన్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా డ్రోన్ లు ఎగురవేయటం నిషేధమన్నారు. ఎవరైనా నిబంధనలు మీరి డ్రోన్ లను ఎగురవేస్తే సదరు డ్రోన్లను సీజ్ చేయటంతో పాటు ఎగురవేసిన వ్యక్తుల మీద క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూన్ 4న ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నిర్వహించుట కొరకు పలు ముందస్తు భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు జిల్లా ప్రజలు, రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## స్కూల్ బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి

### ఇంచార్జ్ ఆర్టీవో మురళీమోహన్




నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)స్కూల్ బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి అని నెల్లూరు రవాణా శాఖ ఇంచార్జ్ ఆర్టీవో మురళీమోహన్ తెలియజేశారు. ఇంచార్జ్ ఉప రవాణా కమిషనర్ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరులో ఫిట్నెస్ సర్టిఫికెట్ల కోసం వచ్చిన బస్సులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం, వాహనం కండిషన్ లో ఉందా ..లేదా తెలుసుకునేందుకు డ్రైవింగ్ చేసి పరిశీలించడం జరిగిందని ఆర్టీవో మురళీమోహన్ పేర్కొన్నారు.

విద్యాసంస్థల సంబంధిత బస్సుల వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రాల కాల పరిమితి మే 15తో ముగిసిందన్నారు.పాఠశాలలు , కళాశాలలు తెరిచే సమయానికి అన్ని బస్సులు ఎఫ్ సి (వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రం) పునరుద్ధరించుకోవలసిన అవసరం ఉందన్నారు. కాలయాపన చేసి వాహనాల ఫిట్నెస్ చేసుకోకుండా బస్సులు తిరిగిన పక్షంలో వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు సంబంధిత విద్యా సంస్థ యజమానిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఫిట్నెస్ తనిఖీలో మోటార్ వాహనాల తనిఖీ అధికారులు బాలమురళీకృష్ణ ,షేక్ బాబులు కూడా క్షుణ్ణంగా బస్సుల సాంకేతికతను, వారు పాటించిన నియమ నిబంధనలను పరిశీలించారు. ఇప్పటివరకు జిల్లాలో దాదాపుగా 300 వాహనాల వరకు ఫిట్నెస్ సర్టిఫికెట్ల ను ఇవ్వడం జరిగిందని, సాంకేతికతకు లోబడని 70 వాహనాల్ని లోపాల్ని గుర్తించి తిరస్కరించామని ఆర్టీవో మురళీమోహన్ తెలిపారు.

# కోవూరు నియోజకవర్గం

## శేష వాహనంపై స్వామి అమ్మవార్లు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి స్వామి అమ్మవార్లు గురువారం శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం తిరుచా ఉత్సవం గ్రామోత్సవం నిర్వహించారు. తిరుచా ఉత్సవానికి ఉభయకర్తలగా కీర్తిశేషులు శ్రీశైలం శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. రాత్రి శేష వాహనంపై స్వామి అమ్మవార్లను ఉంచి రకరకాల పూలతో అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలోని పురవీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. వేద మంత్రం చారుల మధ్య మంగళ వాయిద్యాలు నడుమ అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల కాలక్షేపం కొరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలుఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి వి. గిరి కృష్ణ పర్యవేక్షించారు. ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంగమాంబ సన్నిధిలో వేలంపాటలు



**దుత్తలూరుమేజర్ న్యూస్.,** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీవెంగమాంబ పేరంటాలమ్మ ఆలయ ఆవరణలో గురువారం వచ్చేనెల 2 నుంచి 27వ తేదీ వరకు జరగన నున్న బ్రహ్మోత్స వాలకు సంబంధించి వివిధ అంశాలపై బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ప్రధాన ధర్మకర్త తుమ్మల సురేషబా బు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఉష శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయ కార్య నిర్వాహణాదికారి పీ కవితిల ఆధ్వర్యంలో సీలు టెండరు బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలంపాటల్లో బ్రహ్మోత్సవాల్లో విద్యుత్ పుష్పాలంకరణు సరఫరా రహదారుల మరమ్మత్తులు, జంగిల్ ఏర్పాటు తదితర వాటికి వారుకొన్నారు. ఉప ప్రధాన అర్చకులు బెల్లంకొండ పెద భద్రయ్య ఆలయ సిబ్బందిగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

## భక్తి ప్రపత్తులతో శ్రీ కోదండరామ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**వింజమూరు మేజర్ న్యూస్** కలిగిరి మండలం బట్టువారిపాలెం గ్రామంలో శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి ప్రపత్తులతో నిర్వహింపబడుతున్నాయి అందులో భాగంగా రెండవ రోజు స్వామివారికి ఉదయం పాలాభిషేకం అర్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు సాయంత్రం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చెక్కభజన కార్యక్రమాన్ని జరిపించారు ఈ కార్యక్రమానికి ఉదయకర్తలుగా మూలి వారి కుటుంబీకులు వ్యవహరించారు మధ్యాహ్నం రాత్రికి గొప్ప అన్నదానం కార్యక్రమాన్ని జరిపించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కిశోర బాలికలకు అవగాహన సదస్సు



**బుచ్చిరెడ్డిపాళెం (మేజర్ న్యూస్ )** 13సంవత్సరాలనుండి 45సంవత్సరాల వయసు గల మహిళ లకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని ఐ.సి. డి. ఎస్ సూపర్వైజర్ ఉమా తెలిపారు. గురువారం మండలం లోని సాలూమానుపురం గ్రామం లోని అంగన్వాడీ స్కూల్ ఈ కార్యక్రమం ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్ వైజర్ ఉమా మాట్లాడుతూ మహిళలు ఉపయోగించే శానిటరీ ప్యాడ్స్, రుతు స్రవం ల పై ఉన్న అపోహలను తొలిగించడం పై ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.కిశోర బాలికల కు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో శానిటరీ ప్యాడ్స్ లను ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలియజేసారు. అనంతరం సెక్టార్ మీటింగ్ ను ఏర్పాటు చేసి అంగన్వాడీ వర్కర్లకు పలు సూచనలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ప్రభావతి, పద్మ, సుజాత, మణెమ్మ, మస్తానమ్మ, యశోద, పద్మ, పెంచలమ్మ, సుజాత, రాధా, సునీత, వెంకటరమణమ్మ, సుజాత, లలిత, కమలమ్మ, మై మున్నిషా,రమణమ్మ, శేషమ్మ, అమృత, అమరసేన, పావని శేషమ్మ, శ్రీదేవి, విజయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## రేపు హనుమజ్జయంతి వేడుకలు





**ఉదయగిరి మేజర్ న్యూస్.,** పట్టణ శివారు ప్రాంతంలోని దుర్గంపల్లెకు వెళ్లే మార్గంలో గల శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ సన్నిధిలో శనివారం హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించన ఉన్నట్లు నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాత సేవ, విశేష అలంకరణ, అభిషేకాలు, మంగళతోరణం, సిందూరంతో పూజలతోపాటు తీర్థప్రసాదాల వితరణ జరుగుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్నదానం, భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు కావున భక్తులు అధికసం ఖ్యలో పాల్గొనాలని వారు కోరారు . దుత్తలూరు గ్రామంలో వెలసి శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమజ్జయంతి సం దర్భంగా ప్రత్యేక హజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## వేగూరు ఆది మహారాజ్ కు నంది అవార్డు



**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్** “”మెగా ఎంటర్ ప్రైసెస్ ప్రజెంట్”” ఫిలిం డైరెక్టర్ శిరీష రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ హైదరాబాదులోని బిర్లా మందిర్ ఫంక్షన్ హాల్ నందు “ఐకాన్”మరియు “నంది” అవార్డుల కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్ ,సెల్ఫ్ డిఫెన్స్ కాన్సెప్ట్ విభాగంలో మన నెల్లూరు జిల్లాకు చెందిన స్వై మార్షల్ ఆర్ట్ జిల్లా సెక్రటరీ అయిన వేగూరు ఆది మహారాజ్ కి నంది అవార్డును మరియు తన స్టూడెంట్స్ కి ఐకాన్ అవార్డులు రావడం మన నెల్లూరు జిల్లాకు గర్వకారణం అని స్వే ట్రైనింగ్ అకాడమీ నందు అవార్డు ఫంక్షన్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి కొనియాడారు అంతే కాకుండా నెల్లూరు చరిత్రలో ఈ నంది అవార్డు ఒక మైలురాయిగా పేరు ప్రఖ్యాతులను తెచ్చి పెట్టిందని మరియు ఇంతటి ఘన విజయాన్ని సాధించిన ఆది మహారాజ్ కి తన స్టూడెంట్స్ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 25 కళా సంఘాల కన్వీనర్స్ దోర్నాల హరిబాబు, అమీర్జాన్, హరినాథ రెడ్డి, బాచి భాస్కర్, కోసూరి రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే సందేశాలు..ఫోటోలు పోస్ట్ చేస్తే అడ్మిన్ దే బాధ్యత

## - జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్

**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**సోషల్ మీడియా , వాట్సాప్ లలో ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు పోస్టు చేస్తే గ్రూప్ అడ్మిన్స్ వారే పూర్తి భాధ్యత వహించాల్సి వస్తుందని జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు. సోషల్ మీడియా , వాట్సాప్ లలో ఎగ్జిట్ పోల్స్ తరువాత ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదన్నారు. ఎవరైనా అటువంటి సందేశాలు, ఫోటోలు పంపిన యెడల గ్రూప్ అడ్మిన్స్ దే పూర్తి భాధ్యత అని, అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్స్ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

## శ్రీధర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందాలి..

## ఆసిఫ్ భాషా ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అత్యధిక భారీ మెజారిటీ ఓట్లతో గెలుపొందాలని కోరుతూ ఆ పార్టీ సీనియర్ మైనారిటీ నాయకులు అసిఫ్ భాష ఆధ్వర్యంలో గురువారం రాజస్థాన్లోని అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మధ్యనే ఉండే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నుంచి భారీ మెజారిటీతో గెలవడం జరుగుతుందన్నారు. ఫలితంగా రాజస్థాన్లోని అజ్మీర్ దర్గాలో ప్రార్థన చేశామని ఆసిఫ్ భాష తెలిపారు. ఆయన వెంట మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు గౌడ ప్రతిభా పురస్కారాలు



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవా సమితి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత కోసూరు గోవిందయ్య గౌడ్ ఆశయ సాధన కోసం నెల్లూరు జిల్లాలో 2023- 24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు తోట ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ప్రతిభా పురస్కారం పొందిన ప్రతి ఒక్కరికి 5 వేల నగదు, క్యాలిక్యులేటర్ పుస్తకాలు తదితర విద్యాసామాగ్రి అందిస్తామన్నారు తమ దరఖాస్తులను జూన్ 30 లోపు పంపాలని కోరారు. మరిన్ని వివరాలకు 814244 2333 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడవడి ముత్యం గౌడ్, ఆలపాక శ్రీనివాసులు, దద్దోలు రామచంద్రయ్య గౌడ్, కోసూరు వెంకటసుబ్బయ్య, తాతా సుబ్బారావు, దాసరి వెంకటేశ్వర్లు అన్నం సుబ్బారావు రావుల రంగన్న వెంపులూరు శ్రీనివాసులు, నిమ్మల మల్లికార్జున్, కోసూరు వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పల్లెల్లో పాలన అస్తవ్యస్తం





- తాండవిస్తున్న పారిశుద్ధ్యం

-విపరీతమైన దోమలు

- పనిచేయని కుళాయిలు, వెలగని వీధి దీపాలు

-పట్టించుకోని పాలకులు అధికారులు

- అవస్థల్లో మండల ప్రజలు

మర్రిపాడు మేజర్ న్యూస్ : జిల్లాలోనే అతిపెద్ద మండలం. ఆ మండలంలో ఎటు చూసినా సమస్యలతో స్వాగతం పలుకుతోంది. దీంతో పల్లె పాలన అస్తవ్యస్తంగా మారిందనే చెప్పవచ్చు. ఏ గ్రామంలోకి వెళ్లిన పారిశుద్ధ్యం తాండవిస్తూ దర్శనమిస్తోంది. దీనికి తోడు దోమలు తోడై ప్రజల అనారోగ్యానికి గురిచేస్తుంది. పని చేయని కుళాయిలు వెలగని వీధి దీపాలతో అల్లాడిపోతున్నారు. సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. అదే జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్న మర్రిపాడు మండలం పరిస్థితి. వివరాల్లోకి వెళ్తే... జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు మండలంలో 24 పంచాయితీలు 47 గ్రామాలు ఉన్నాయి. ప్రతి పంచాయతీలోనూ గ్రామంలోనూ సమస్యలు తాండవిస్తున్నాయి. కనీసం మౌలిక సదుపాయాలు కూడా కరువు అవడంతో ఆ మండల ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. పేరుకి మర్రిపాడు మండలం గురించి గొప్పలు చెప్పుతున్నారే తప్ప ప్రజలు పడుతున్న పాట్లు ఎవరికీ పట్టడం లేదు. కనీసం గ్రామాల్లో వీధిలైట్లు కూడా ఉంది. ఎటు చూసినా గ్రామంలో పనిచేసేటువంటి నీటి కుళాయిలు కూడా నిరుపయోగంగా మారడంతో ప్రజలు త్రాగునీటికి కూడా నానా తంటాలు పడుతున్నారు. ఫలితంగా మినరల్ వాటర్ ను కొనుగోలు చేసి గొంతు తడుపుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక క్యాను ధర పది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి దాహార్తి తీర్చుకుంటున్నారు. ఒకవేళ కుళాయిలు పనిచేసిన వాటికి సరైన మరమ్మత్తులు లేక వచ్చేటటువంటి నీరు కాస్త అంతర్గత రహదారులు లోకి ప్రవేశించి పారిశుద్ధ్యనికి తావిస్తోంది. దీంతో ఆ పారిశుధ్యం వెంబడి దోమలు చేరి ప్రజల అనారోగ్యానికి గురిచేస్తుంది. పంచాయతీల్లో సర్పంచులు ఎంపీటీసీలు ఉన్నప్పటికీ కల్పించలేని పరిస్థితి నెలకొంది. దీంతో పల్లెల్లోని ప్రజలు అల్లాడిపోతున్నారు. దీంతో పల్లె పాలన కుంటుపడిందని చెప్పవచ్చు. పారిశుద్ధ్యం ఏర్పడిన గ్రామాల్లో కనీసం వైద్య సిబ్బంది వెళ్లి బ్లీచింగ్ చల్లిన పాపాన పోలేదు. ఈ పారిశుధ్యం వల్ల జ్వరాలు సోకితే ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం ఏఎన్ఎంలు కూడా గ్రామాల సందర్శించిన దాఖలాలు కనిపించడం లేదు. గ్రామాల్లోని సమస్యలు నెరవేర్చమని సర్పంచ్లను ఎంపీటీసీలు అడిగినప్పటికీ తమకే నిధులు కరువయ్యాయని ఇప్పుడు ఏమి చేయలేమని సమాధానం ఇస్తున్నదంతో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక తనమునకలవుతున్నారు. కావున వెంటనే సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకొని పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆత్మకూరులో టౌన్‌హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

-నేతలు చొరవచూపాలి



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు పట్టణంలో ఒక పురమందిరం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఆత్మకూరు పట్టణం గ్రామపంచాయతీ స్థాయి నుండి 2012లో మున్సిపాలిటీగా మారి పలు విదాలుగా పట్టణం అభివృద్ధి చెందింది. పట్టణంలో ఏదేని చిన్నపాటి కార్యక్రమం నిర్వహించుకోవాలన్నా తీవ్ర అసౌకర్యంగా ఉంటుంది. ప్రభుత్వపరంగా కూడా ఏదేని ఆధ్యాత్మిక, ఇతర కార్యక్రమాలు, శిక్షణా తరగతులు నిర్వహించాలంటే ఏదో ఒక కళ్యాణమండపం, పట్టణంవెలుపలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి, ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజీల్లో ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంగా ఉండడంతోపాటు రెవిన్యూ డివిజన్‌గా, మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయింది. ప్రభుత్వ జిల్లా వైద్యశాల కూడా ఆత్మకూరులోనే ఉంది. అనేక భవనాలు, విశాలమైన రోడ్లు, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ తదితరాలు ఏర్పాటు చేశారు. పట్టణం బాగా విస్తరించింది. కార్యక్రమాలు కూడా పెరిగిపోతున్నాయి. ఏదేని సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించుకోవాలన్నా అవకాశం లేకుండా ఉంది. చిన్నపాటి కార్యక్రమం కానీ, సభలు, సమావేశాలు జరుపుకోవాలంటే అవకాశం లేనందున తప్పకుండా ఒక పురమందిరం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గతేడాదివరకు మున్సిపల్ కార్యాలయం స్థానిక నేతాజిక్లబ్‌గా పిలువబడే భవనంలో నిర్వహిస్తుండగా మున్సిపల్ నూతన భవనాలు నిర్మాణం పూర్తికావడంతో అక్కడకు కార్యాలయం తరలించారు. అయితే నేతాజీక్లబ్‌నే నిర్వాహకులు పురమందరంగా భావిస్తున్నారు. కాగా అక్కడ కనీససౌకర్యాలు లేనందున అందరూ వినియోగించుకోలేకున్నారు. ఆత్మకూరులో అవసరాన్ని గుర్తించి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఒకపురమందిరాన్ని ఏర్పాటు చేయాలని సర్వత్రా కోరుతున్నారు. లేదా నేతాజీక్లబ్‌నైనా కనీససౌకర్యాలతో పురమందిరంగా మార్పుచేయాలని, వెంటనే ఈవిషయంపట్ల పాలకులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## బి సి జి టికాను సద్వినియోగం చేసుకోండి



అనంతసాగరం (మేజర్ న్యూస్) అనంతసాగరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి గురువారం పెద్దవారికి క్షయ వ్యాధి నివారణ కొరకు ముందస్తుగా టీ. కా ను ఇస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు వరకు 1663 మందికి టీ కాను ఇచ్చామని, ఇది కోవిడ్ తరహా వ్యాక్సిన్ కాదని అపోహలు వద్దని ఆయన తెలిపారు. వ్యాక్సినేషన్ కోసం సమీప ఎంఎల్ హెచ్పి, ఏఎన్ఎం, ఆశా లను సంప్రదించాలని తెలిపారు. ఇది కొత్త టీకా కాదని పుట్టిన పిల్లలకు వేసే టీకా తరహా అని ఎటువంటి దీర్ఘకాలిక దుష్ప్రభావాలు ఉండవని ఆయన తెలిపారు.

## కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



నెల్లూరు, (మేజర్ న్యూస్)సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పరిశీలించారు. రోజువారీ తనిఖీల్లో భాగంగా గురువారం సాయంత్రం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను పర్యవేక్షిస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో చేపడుతున్న కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నెల్లూరు సిటీ, కోవూరు రిటర్నింగ్ అధికారులు వికాస్, సేదు మాధవన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ





మర్రిపాడు మేజర్ న్యూస్: మర్రిపాడు మండలంలోని అన్ని పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు గురువారం మర్రిపాడు మండల అభివృద్ధి కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్ పాల్గొని వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన పౌష్టికాహారము అందించడం తదితర అంశాలపై వివరించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు అన్ని పోషకాలు అందేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘ నాయకులు రత్తయ్య,మండలంలోని అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు,సీఎంఆర్టీలు కస్తూరయ్య,తిరుపతయ్య, పట్టాభి, శ్రీనివాసులు,నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఇక్కట్ల నివారణకు చర్యలు



అనంతసాగరం (మేజర్ న్యూస్) అనంతసాగరం మండలం సోమశిల లోని హిల్ కాలనీ కి నీటి పంపిణీ సక్రమంగా లేక పోవడంతో పంచాయతీ చర్యలకు ఉపక్రమించింది. పెన్నా ఏటిలో పంపు హౌస్ దిగువన నూతన బోర్ పాయింట్ను ఏర్పాటు చేశారు. దెబ్బతిన్న పైప్ లైన్ల స్థానంలో నూతనంగా కొత్త పైపులను నిర్మించారు.

## కౌంటింగ్ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన



సంగం,మేజర్‌న్యూస్:సంగం మండలం తలుపురుపాడు, చెన్నవర ప్పాడు, తరుణవాయి,ఫుడ్ హౌస్ పేట గ్రామాల్లో ఎన్నికల కోడ్ నేపథ్యం లో కౌంటింగ్ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించిన తహసీల్దార్ రమాదేవి,ఎస్సై నాగార్జున రెడ్డి

# ఉదయగిరి నియోజకవర్గం

## సదా సంతోషంగా ఉండే స్వభావాన్ని తయారుచేసుకోవాలి

**వింజమూరు మేజర్ న్యూస్**జీవితం యొక్క అత్యంత ముఖ్యమైన గుణాలలో సంతోషం ఒకటి. ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ చాలా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. వారి జీవితంలో ఏ క్షణంలోనైనా ఎవరూ తమ సంతోషాన్ని కోల్పోకూడదని అనుకుంటారు. మానవ జీవితంలో సంతోషంగా ఉండటం కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. ఇది మానవులందరిలో అత్యంత ప్రాధాన్యత కలిగినది. కానీ అదే సమయంలో సంతోషం శాశ్వతం కాదని, అది చాలా త్వరగా వచ్చి పోతుందని అందరూ భావిస్తారు. ఎందుకంటే ఈ రోజు ప్రపంచంలోని చాలా మంది యొక్క సంతోషానికి మూలం బాహ్యమైన దానిపై ఉంది. మన ప్రస్తుత జీవితంలో ఈ బాహ్య మూలాలు హెచ్చు తగ్గులవుతూ మారుతూనే ఉంటాయి. ప్రపంచంలోని కొందరు వ్యక్తులు సంతోషమంటేనే ఇలా అస్థిరంగా మరియు తాత్కాలికంగా ఉండేటటువంటిదని భావిస్తారు. ఇంకా, ప్రపంచంలో సదా సంతోషంగా ఉన్న సమయం అంటూ ఏది లేదని భావిస్తారు. కానీ అది నిజం కాదు ఎందుకంటే భగవంతుడు ఆనంద సాగరుడు. వారి వైబ్రేషన్లు, మాటలు మరియు చర్యలతో సృష్టించబడిన అసలైన ప్రపంచం ఏ రకమైన దుఃఖం లేకుండా ఆనందంతో నిండి ఉంటుంది.కాబట్టి, మనం మొదట జీవించిన ఆనంద ప్రపంచంలోని మన అసలు సంస్కారాలు నిరంతర సంతోషాన్ని కలిగి ఉన్నాయని, తాత్కాలికమైనవి కాదని చివరికి మనం గ్రహించాలి. మనం గ్రహించవలసిన మరో విషయం ఏమిటంటే, ఆనంద ప్రపంచంలోని బాహ్యమైన ప్రతిదీ స్వచ్ఛమైనది, పరిపూర్ణమైనది అయినప్పటికీ, మన సంతోషం బయట దేనిపై కాకుండా మన అంతర్గత ఆత్మ సాఫల్యంపై ఆధారపడి ఉండేది. మనం బయట ఉన్న ప్రతిదానిని అంటే మన శారీరక సౌందర్యం, మన సంబంధాలు, మన పాత్రలు, మన పరిపూర్ణ ఆరోగ్యం, మన అపారమైన సంపద మరియు బాహ్యంగా మనకు అందించిన ప్రకృతి యొక్క అందమైన బహుమతులను ప్రేమించాము మరియు ఆనందించాము. కానీ అదే సమయంలో మన సంతోషం వాటిపై ఆధారపడి ఉండేది కాదు. ఇప్పుడు మనల్ని మనం నింపుకోవాల్సినవి అనేక సంస్కారాలు మన వెలుపల ఏం జరిగినా బేషరతుగా సంతోషంగా ఉండడం నేర్చుకోవాలి ఎందుకంటే ఇప్పుడు ప్రపంచం మరికొన్ని సంవత్సరాల పరివర్తన తరువాత నిరంతర సంతోషం యొక్క దశలోకి ప్రవేశిస్తుంది దానిని భగవంతుడు మళ్లీ సృష్టిస్తున్నారు అందులో మనం భాగం అవుతాము మన ప్రస్తుత సంస్కారాలను భవిష్యత్తులోకి తీసుకువెళతాము.

## శంఖవరంలో ఘనంగా గంగమ్మ పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం శంఖవరం గ్రామంలో గురువారం ఘనంగా గంగమ్మకు పూజలు నిర్వహించారు వర్షాలు సరిగా లేక వంటలు సాగు చేయలేక అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో గంగామాతను కరుణించి ఆమె కరుణ కటాక్షంతో వర్షాలు కురుస్తాయని నమ్మకంతో గ్రామస్తులంతా కలిసి అమ్మవారికి ఘనంగా పొంగళ్ళు చెల్లించారు ఉదయాన్నే పరిశుభ్రంగా తరలింపు స్థానాలు చేసి నైవేద్యాలు తయారు చేసుకుని అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు ఆలయంలో పొంగళ్ళు చెల్లించి నైవేద్యాలు సమర్పించి అమ్మవారి కరుణ కటాక్షం కోసం ఎదురు చూశారు అమ్మ దయతో వర్షాలు కురుస్తాయని నమ్మకంతో ఈ పొంగళ్ళు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు

## రహదారి సౌకర్యం కల్పించండి

### లెక్కల వారి పాలెం గ్రామస్తుల విన్నపం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కల వారి పాలెం గ్రామానికి వింజమూరు ఆత్మకూరు రహదారిలోని దొడ్ల డైరీ సమీపం నుండి రహదారి సౌకర్యం కల్పించాలని ఆ గ్రామస్తులు విన్నవించుకున్నారు ప్రధాన రహదారి నుండి గ్రామంలో గ్రావెల్ రోడ్డు పూర్తిగా గుంతల మయం అయ్యి కనీసం పాదచారులు కూడా నడిచేందుకు వీలులేకుండా రెండు వైపులా కంప చెట్లు అల్లుకుపోయి ఉన్నాయి అని వాటిని తొలగించి రహదారి సౌకర్యం కల్పించాలని అధికారులకు విన్నవించుకున్నారు గ్రామంలో నుండి వింజమూరు బస్టాండ్ కు వచ్చే ఆత్మకూరు వెళ్లాలంటే దాదాపుగా పది కిలోమీటర్ల దూరం ఉంటుందని పై మార్గం గుండా వచ్చినట్లయితే కేవలం రెండు మూడు కిలోమీటర్ల దూరం తోనే ప్రధాన రహదారిలో చేరుకోవచ్చు అని ఈ మార్గం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు అంతేకాకుండా వర్షాకాలం వచ్చినట్లయితే ఈ మార్గం ద్వారా మనుషులే కాకుండా పశువులు కూడా



వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉంటుంది అన్నారు కావున సంబంధిత అధికారులు స్పందించి ఆ మార్గాన్ని పరిశీలించి కంప చెట్లను తొలగించి సౌకర్యవంతం చేయవలసిందిగా ఆ గ్రామస్తులు విన్నవించుకున్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ సొసైటీ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరప్రసాదిని



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులో బి సురేంద్ర రాజు డైరెక్టర్ గా ఏర్పాటుచేసిన శ్రీ సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ సొసైటీ లో భాగమైన శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ స్కూల్ రెండవ బ్రాంచిగా ఏర్పాటు చేశారని అది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరప్రసాదనిగా మారిందని విశ్రాంత డి ఎం అండ్ హెచ్ ఓ కె మాశిలామణి మరియు జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ సంస్థ ద్వారా గురువారం నవోదయ శిక్షణా తరగతులను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఇలాంటి నవోదయ శిక్షణ సంస్థలు ఏర్పాటు చేయడం పరిసర గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో సహాయకారిగా ఉంటుందన్నారు అదేవిధంగా దూర ప్రాంతాలకు వెళ్లి అధిక ఖర్చులు చేయలేక వెనుకడుగు వేస్తున్న నైపుణ్యం ఉన్నవిద్యార్థులకు ఎంతో మేలుగా ఉంటుందన్నారు ఉదయగిరిలో మొట్టమొదటగా నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేశారని తద్వారా ఎంతోమంది ఐఏఎస్లు ఐపీఎస్లు ఐఆర్ఎస్ లు అయ్యారని అలాంటి విద్యాలయం ద్వారా విద్యను అభ్యసించేందుకు క్రింది స్థాయిలో శిక్షణను అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ సంస్థ అధినేత సురేందర్ రాజుకు అభినందనలు తెలిపారు డాక్టర్ కే మాశిలామణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు ఎంతోమంది ఈ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మేలుగా ఉంటుందన్నారు నవోదయ విద్యాలయ ప్రవేశం కోసం సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ సంస్థ ద్వారా మెరుగైన శిక్షణను పొంది అత్యధిక మంది నవోదయ పాఠశాలలో సీట్లు సాధించాలని తద్వారా విద్యార్థులు యొక్క జీవితాలు బంగారుమయం కావాలన్నారు ఈ శిక్షణ కోసం నెల్లూరు కావలి లాంటి దూరప్రాంతాలకు వెళ్లలేని విద్యార్థులు వింజమూరులోనే నాణ్యమైన శిక్షణను పొందవచ్చని తెలిపారు గతంలోనే ఎంసెట్ కోచింగ్ ప్రారంభించి అత్యధిక సీట్లను పొంది మంచి పేరును పొందారు అదేవిధంగా నవోదయ ప్రారంభించిన తొలి సంవత్సరంలోనే మంచి విజయాలు పొందగలరని ఆశిస్తున్నట్లు తెలిపారు చివరగా సంస్థ డైరెక్టర్ సురేందర్ రాజు మాట్లాడుతూ ఇప్పటికీ అడ్మిషన్లు దాదాపుగా పూర్తయ్యాయని ఇంకా దరఖాస్తు చేసుకోవలసిన వారికి సోమవారం లోపల దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో గణపం చంద్రారెడ్డి బి రామస్వామి సుబ్బరాయుడు రవి సంస్థ సిబ్బంది తదితరులున్నారు.

## 2024 లో మల్ల సీఎం జగన్



**ఉదయగిరి మేజర్ న్యూస్.** 2024లో మల్ల సీఎం గారు జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని ఉదయగిరి మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు స్థానిక వైసీపీ కార్యాలయంలో జగన్ 2019 మే 30వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా ఉదయగిరిలో వైసీపీ నాయకుల సంబరాలుచేసారు.ఉదయగిరి పట్టణం వైసీపీ కార్యాలయం లో నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచి పెట్టారు.. ఉదయగిరి మండల వైసీపీ కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి మరియు . జడ్పీటీసీ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, జగన్ మే 30వ తేదీన ప్రమాణ స్వీకారం చేసి సుభిక్షమైన పాలన అందించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుందని, మే 30 చంద్రబాబు రాక్షస పాలనకు చర్మ గీతం పాడిన రోజు అని, జగన్ మోహన్ రెడ్డి అత్యధిక సీట్లు గెలుచుకుని జూన్ 9వ తేదీన విశాఖ పట్టణం లో ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు అని, మన ప్రియతమ నాయకులు మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, అయన అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని హితవు పలికారు. ఉప సర్పంచ్ మృతుజా హుస్సేన్ ఎంపీటీసీ సభ్యులు తిరుపతి సర్పంచ్ గౌస్ మొయిద్దీన్ పెంచలయ్య గడియాల్చి ఎసదని అశోక్ కుమార్ సామ్రాట్ ఉప్పుటూరు శ్రీను కో ఆప్షన్ సభ్యులు సుభాని తదితరులు పాల్గొన్నారు

## కౌంటింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం

**ఉదయగిరి మేజర్ న్యూస్.** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వచ్చేనెల 4వ తేదీన నెల్లూరులోని ప్రియదర్శిని కళాశాలలో జరిగే ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి కౌంటింగ్ సిబ్బందికినియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు . గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వివిధ రాజతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ సమయంలో పాటించాల్సిన నియమనిబంధనలను వివరించారు. నియోజకవర్గానికి సంబంధించి 14 టేబుళు ఏర్పాటు చేసి 24 రౌండ్లలో కౌంటింగ్ను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో నె హ్రూ బాబు పలు పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కావలి నియోజకవర్గం

## రైతులకు విద్యుత్ సరఫరాలో సమయాలు మార్చాలి.



**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలంలోని వ్యవసాయ రైతులకు ప్రభుత్వం ప్రస్తుతం అందచేస్తున్న 7 గంటల విద్యుత్ సమయాన్ని మార్చి రైతులను వేసవి వడదెబ్బల నుంచి కాపాడాలని నాగుల వరం పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు యర్రం వెంకటేశ్వర్లు రెడ్డి గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8.30 నుంచి సాయంత్రం 3.30 , మరోవారం 9.30 నుంచి 4.30 గంటల వరకు అందచేయడం వలన రైతులు, రైతు కూలీ ఎండకు అస్వస్థతకు గురి అవుతున్నారని ఆవేదన చెందారు. రైతులు, కూలీల ఆరోగ్యాని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా సమయాని ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అందచేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నారపరెడ్డి శేఖర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఏగూరు ప్రశాంత్, పందిటి వెంకటేశ్వర్లు, తిరుపాల్ రెడ్డి, కేశవరెడ్డి వెంకటేశ్వర్లు, బత్తుల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నూతన కాపులకు అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు.



**కావలి మేజర్ న్యూస్:**కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో నూతనంగా నియమితులైన మత్స్యకార కాపులకు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. గురువారం తుమ్మలపెంట లో జరిగిన కార్యక్రమంలో పెద్ద కాపు ఆవుల వెంకటేశ్వర్లు, రెండవ కాపు వెంకటేశ్వర్లు, మూడవ కాపు వాయిల వెంకటేశ్వర్లు ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం, మత్స్యకారుల సంక్షేమం కోసం, గ్రామ అభివృద్ధి కోసం గ్రామ కాపులు విశేషంగా కృషి చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, కావలి రూరల్ మండలం ఎన్నికల పరిశీలకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, సోమయ్యగారి రమణ, బొట్లగుంట శ్రీహరి నాయుడు, చెంచంగారి శ్రీను, శీను బాబు, తదితరులు పాల్గొన్నారు..

## నా పాదయాత్రను విజయవంతం చేయండి : తిరువీధి ప్రసాద్



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక కచ్చేరి లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నుండిబోగోలు మండలం కొండ బిట్రగుంటలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు తిరువీధి ప్రసాద్ తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని అలాగే పార్లమెంటు సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా అత్యధిక స్థానాలతో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అత్యధిక స్థానాలు రావాలని వీరి అందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని జూన్ ఒకటో తేదీన ఉదయం 6 గంటలకు ఈ పాదయాత్ర ప్రారంభమవుతుందని, అలాగే కొండ బిట్రగుంట దేవస్థానం కి వెళ్ళు మార్గం మధ్యలో కావ్య కృష్ణారెడ్డి పాదయాత్రలో పాల్గొంటారని, కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు తిరివీధి ప్రసాద్ తెలిపారు. కావున కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బిజెపి, జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పాదయాత్రను జయప్రదం చేయవలసిందిగా కావలి పట్టణ మరియు నియోజకవర్గ ప్రజలను కోరారు.

# రాజకీయ ఉద్దండుల బరి








## -ఆత్మకూరు అదనపు పదవుల సిరి

## -తాజాగా ఎవరికి దక్కనుందో మరి

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** నెల్లూరు జిల్లా ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం అనాదిగా అనేకమంది రాజకీయప్రముఖుల ఎన్నికల బరిగా, అదనపు పదవులు సంక్రమింపజేసే సిరిగా అందరూ భావిస్తుంటారు. ఈనియోజకవర్గ 2019 ఎన్నికల్లో గెలిచిన శాసనసభ్యులు మేకపాటి గౌతంరెడ్డి రాష్ట్ర మంత్రివర్గంలో అత్యంత కీలకంగా ఐటి,పరిశ్రమలు,వాణిజ్య,జౌళి,నైపుణ్యాభివృద్ధి తదితర శాఖల మంత్రిగా, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సన్నిహితులుగా కొనసాగుతుండగా గత ఏడాది ఫిబ్రవరిలో గుండెపోటుకుగురై హఠాన్మరణం చెందారు. దాంతో గత జూన్23వతేదీన ఉప ఎన్నిక జరిగింది. గౌతంరెడ్డి మాజీ ఎంపి ,సీనియర్ నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డి తనయుడు కాగా ఆయన వారసుడుడుగా సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా పోచేసేలా నిర్ణయించగా ఆయన ఆ ఎన్నిల్లో వైసిపి అభ్యర్థిగా పోటీచేసి అఖంఢమెజారిటీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డి, తెలుగుదేశం అభ్యర్థిగా మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు పోటీచేయడం తెల్సిందే. ఈనెల13వతేదీన పోలింగ్ జరుగగా జూన్4వతేదీన ఓట్లలెక్కింపు జరుగనుంది. మరి విజయం ఎవరిని వరిసుప్తోందో చూడాల్సి ఉంది. అదీగాక ఈ నియోజకవర్గంలో గెలిచినవారికి మంత్రి తదితర అదనపు పదవులు లభిస్తుంటాయి. ఈదపా ఎవరిని విజయం వరిస్తుందో, వారికి ఏదేని అదనపు పదవి లభిస్తుందా చూడాల్సి ఉంది. 1952నుండి అసెంబ్లీ ఏర్పడ్డాక ఆత్మకూరు నియోజకవర్గం నుండి పోటీచేసి గెలుపొందినవారు, ఓటమిచెందిన వారు అత్యధికశాతం మంది అదనపు పదవులు పొందడం, ప్రాధాన్యత పొందడం జరుగుతోంది. ఈ నియోజకవర్గంలో పోటీచేసి స్వల్ప ఓట్లతేడాతో ఓటమిచెందిన ముప్పవరపు వెంకయ్యానాయుడు బిజెపి జాతీయ అధ్యక్షుడుగా, జాతీయ ఉపాధ్యక్షుడుగా, కేంద్రమంత్రిగా వ్యవహరించి భారత ఉపరాష్ట్రపతిగా కొనసాగిన విషయం విధితమే. 1952లో ఆత్మకూరులో ఎమ్మెల్యేగా గెలుపొందిన జి.సి.కొండయ్య రాష్ట్రస్థాయి జనతాపార్టీ నేతగా, మంచి వక్తగా, మేధావిగా పేరుగాంచారు. 1955లో ఇక్కడ గెలుపొందిన బెజవాడ గోపాల్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, గవర్నర్‌గా పదవులు పొంది జాతీయ,రాష్ట్ర స్థాయిలో ప్రముఖనేతగా గుర్తింపు పొందారు. 1959, 1962లో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆనం సంజీవరెడ్డి రాష్ట్రమంత్రిగా, జాతీయ,రాష్ట్ర స్థాయి కాంగ్రెస్‌నేతగా పేరుగాంచారు. 1967లో ఎమ్మెల్యేగా ఎన్నికైన పెళ్ళకూరు రామచంద్రారెడ్డి ప్రముఖ కాంగ్రెస్‌నేతగా ప్రాధాన్యత పొందడంతోపాటు కోస్తాప్రణాళికాభివృద్ధిమండలి చైర్మెన్‌గా అదనపు పదవిని పొందారు. 1978, 1985,1989ల్లో శాసనసభ్యులుగా ఎన్నికైన ప్రముఖ ప్రజావైద్యులు, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి సహచరులు డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి రాష్ట్ర ఆర్థికసంస్థ చైర్మెన్‌గా క్యాబినెట్ ర్యాంకు పదవిని పొందారు. ఈనియోజకవర్గంలో ఇప్పటివరకు 3దపాలు శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహించిన నేత డాక్టర్ సుందరరామిరెడ్డి కావడం గమనార్హం. 1983లో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆనం వెంకటరెడ్డి రాష్ట్రమంత్రి పదవి పొందారు. 1985లో ఇక్కడ పోటీచేసి స్వల్పతేడాతో ఓటమిచెందిన ఎం.వెంకయ్యానాయుడు కేంద్రస్థాయిలో ప్రముఖుడుగా ఎదిగి ఉపరాష్ట్రపతి పదవిపొందారు. 1989లో పోటీచేసి స్వల్పతేడాతో ఓటమిచెందిన





కర్నాటి ఆంజనేయరెడ్డి తన వాగ్ధాటితో రాష్ట్ర పార్టీ అధికారప్రతినిధిగా కొనసాగుతున్నారు. 1994,2004లో ఎమ్మెల్యేగా గెలుపొందిన కొమ్మి లక్ష్మయ్యానాయుడు ఖాదీబోర్డు డైరెక్టర్‌గా అదనపు పదవిపొందడంతోపాటు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజలకోసం అధికారులను సైతం నిలదీసే ప్రజానేతగా పేరుగాంచారు. అదీగాక టిడిపి టిక్కెట్ నిరాకరించగా జాతీయ పార్టీలైన బిజెపి,కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులుగా పోటీచేసిన బొల్లినేని కృష్ణయ్యానాయుడు, డాక్టర్ సుందరరామిరెడ్డిలపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన కొమ్మి లక్ష్మయ్యానాయుడు విజయం సాధించడం విశేషాంశం. 1999లో ఎమ్మెల్యేగా గెలుపొందిన బొల్లినేని కృష్ణయ్యానాయుడు అదనపు పదవులు పొందకున్నా స్వతహాగా ఆర్థికస్థితి మంతుడు కావడంతో స్వంత నిధులతో నియోజకవర్గంలోని అనేకానేక పంటకాలువలకు మరమ్మత్తులు చేయించి , ఆత్మకూరుకు స్వంత నిధులతో ట్యాంకర్ ఏర్పాటు చేసి తాగునీరందించి, అనేక కాలనీల్లో దేవాలయాలు నిర్మించి , నారంపేట సిజెఎఫ్ఎస్ పొలాల్లో స్వంత నిధులతో బావులు త్రవ్వించి ప్రాధాన్యుడుగా పేరుగాంచారు. 1972లో ఎమ్మెల్యేగా గెలుపొందిన కంచర్ల శ్రీహరినాయుడు అదనపు పదవిని పొందకున్నా ఆయన తమస్వంత భూములు 200ఎకరాలను ల్యాండ్‌సీలింగ్‌లో ప్రభుత్వానికి అప్పగించి తమ ప్రాంతంలోని ఎస్సి,ఎస్టీ,బిసిలకు ఆభూములను పట్టాలిప్పించి పేదలకు ఆస్థిని పంచిపెట్టిన నేతగా పేరుగాంచారు. 2009లో ఈనియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా గెలుపొందిన ఆనం రామనారాయణరెడ్డి తొలుత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖామంత్రిగా, అనంతరం కె.రోశయ్య, నల్లారి కిరన్‌కుమార్‌రెడ్డిల మంత్రివర్గంలో ఆర్థికశాఖా మంత్రిగా పదవులు పొందడం, ఆసమయంలో ఆత్మకూరుకు అనూహ్యంగా వేలాదికోట్ల రూపాయల నిధులు సాధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగేలా చేసిన నేతగా అత్యంత ప్రాధాన్యత, పేరుగాంచారు. అనేక వంతెనలు, రోడ్లు, భవనాలు, రెవిన్యూడివిజన్, మున్సిపాలిటీ, ఐటిఐలు, గురుకుల, కస్తూర్బా, ఆదర్శ విద్యాసంస్థలను సాధించిన నేతగా పేరుగాంచారు. 2014లో, 2019లో ఎమ్మెల్యేగా గెలుపొందిన మేకపాటి గౌతంరెడ్డి తొలిదపా ప్రతిపక్షం కావడంతో తమ తండ్రి మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఎంపినిధులు, జిల్లా పరిషత్ నిధులు, స్వంత నిధులతో పలు ప్రజాసమస్యలను పరిష్కరించారు. రెండవ దపా ఎమ్మెల్యేగా విజయం సాధించాక రాష్ట్ర మంత్రివర్గంలో అత్యంత కీలకశాఖల మంత్రిగా, ప్రధానంగా పరిశ్రమల మంత్రిగా కొనసాగారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గెలుపొందిన ఎమ్మెల్యేల్లో అత్యధిక శాతం మందికి అదనపు పదవులు లబించగా ఈ నియోజకవర్గంలో ఆనం వంశస్థులు ముగ్గురు మంత్రి పదవులు పొందగా మేకపాటి వంశస్థుడు మేకపాటి గౌతంరెడ్డి మంత్రిపదవి పొందారు. ఆత్మకూరులో శాసనసభ్యులుగా గెలవడమంటే అదృష్టమేమరి అని పలువురు అభిప్రాయపడుతుంటారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## యధావిధిగానే ఉద్యోగుల జీతాల చెల్లింపు

**- ప్రాన్ నంబర్ లేని వారికి జీతాలు నిలుపుదల అవాస్తవం**

**- ఎటువంటి అవాస్తవ కథనాలు నమ్మొద్దు**

**- జిల్లా ట్రెజరీ అధికారి డి గంగాద్రి**

**నెల్లూరు,( మేజర్ న్యూస్)** కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం పరిధిలో జిల్లాలో విధులు నిర్వహిస్తూ ప్రాన్ నెంబరు లేని ఉద్యోగుల జీతాలు, ప్రావిడెంట్ ఫండ్ చెల్లించని ఉద్యోగుల జీతాలు ఈనెల ఆలస్యం అవుతాయని వస్తున్న వార్తలు అవాస్తవమని, ఎప్పటిలాగే ఈనెల కూడా జీతాలు చెల్లించడం జరుగుతుందని జిల్లా ఖజానా అధికారి గంగాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురించిన "సిపిఎస్ ఉద్యోగుల జీతాలకు బ్రేక్" కథనంపై జిల్లా ట్రెజరీ అధికారి గంగాద్రి స్పందించారు. ఈ కథనంలో పేర్కొన్న విధంగా ప్రాన్ నెంబర్ లేని ఉద్యోగులు, ప్రావిడెంట్ ఫండ్ చెల్లించని ఉద్యోగులకు జీతాలు నిలుపుదల చేస్తున్నట్లు రాసిన వార్త లో వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. 2004 నుంచి సిపిఎస్ స్కీమ్ కింద ఉన్న ఉద్యోగులకు ప్రాన్ నెంబర్ తప్పనిసరిగా ఉందని, ప్రాన్ నెంబర్ లేకపోతే ఉద్యోగి నుంచి ప్రావిడెంట్ ఫండ్ మినహాయించడం కుదరదని, మినహాయించిన జిపిఎఫ్ ఆ ఉద్యోగి ప్రాన్ నెంబర్ కు జమ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగంలో కొత్తగా చేరిన ఉద్యోగులకు మొదటి నెల మాత్రం ప్రాన్ నెంబర్ లేకపోయినా జీతాలు చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లాలో కేవలం ఎనిమిది మంది ఉద్యోగులకు మాత్రమే ప్రాన్ నెంబరు లేదని, వీరికి ప్రాన్ నెంబర్ కోసం దరఖాస్తు చేయాలని ఇప్పటికే ఆయా డిడిఓ లకు సూచించినట్లు ఖజానా అధికారి చెప్పారు. అలాగే మూలవేతనంలో కనీసం ఆరు శాతం జిపిఎఫ్ మినహాయించుకోవడం జరుగుతుందని, ఎప్పటిలాగే జిపిఎఫ్ మినహాయిస్తున్న ఉద్యోగులకు కూడా జీతాలు చెల్లించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఉద్యోగులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యధావిధిగానే అందరికీ ఈనెల జీతాలు అందుతాయని స్పష్టం చేశారు.

## .ఆందోళనకరంగా ఉన్న మలుపులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రాంతంలో పలుచోట్ల రోడ్డు మలుపులు ఆందోళనకరంగా ఉన్నాయని, సంబంధిత అధికారులు పరిశీలించి ప్రమాదకరంగా లేకుండేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మండలంలోని కరటంపాడు-ఆరవేడుజంగాలపల్లి మార్గంలో బొగ్గేరుపై ఓ కల్వర్టును జెడ్ ఆకారంలో నిర్మించారు. ఇది ఆందోళన కరంగా ఉన్నందున వాహనకారులు, ప్రధానంగా ద్విచక్రవాహనకారులు మరింతగా ఇబ్బందిపడుతుంటారు. ఈ కల్వర్టు స్థానంలో హైలెవల్ వంతెన నిర్మించాలని పలువురు కోరుతున్నారు. ఆత్మకూరు-వింజమూరు మార్గంలో తాతిరెడ్డిపల్లి వద్ద కూడా వాగుపై జెడ్ ఆకారపు మలుపు ఉంది. అక్కడ గతంలో ఒక ఆర్టీసీ హైటెక్ బస్సు, పలు లారీలు, ట్రాక్టర్లు ప్రమాదానికి గురయ్యాయి. అక్కడ కూడా వంతెన నిర్మించి అందరి ఆందోళన తొలగించాలని కోరుతున్నారు. ఆత్మకూరు బట్టేపాడు మార్గంలో కూడా శివార్లలోని మలుపు ఆందోళన కరంగా ఉన్నందున సక్రమంగా కల్వర్టు నిర్మించాలని కూడా ఆమార్గంలో ప్రయాణించేవారు కోరుతున్నారు.

# విశేషాదరణపొందుతున్న సరస్వతీదేవి ఆలయం







## --రాష్ట్రంలోనే ఏకైకం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణ శివాలర్లలో బొగ్గేరు గట్టున తిరునాళ్లతిప్పలోని శ్రీశ్రీశ్రీ కాశీనాయన ఆశ్రమప్రాంగణంలోని చదువులతల్లి సరస్వతీదేవి ఆలయం విశేషాదరణ పొందుతోంది. ఈ ఆశ్రమ ప్రాంగణంలో శ్రీ కనకదుర్గాదేవి, నర్మదాబాణశివలింగం, శ్రీ వీరభోగవసంతరాయలు, శ్రీగాయత్రీమాత, శ్రీ అయ్యప్పస్వామి, శ్రీపాదవల్లభుడు, శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ సిద్ధయ్య ఆలయాలతోపాటు సంతానపుట్ట, నాగార్పమ్మ విగ్రహం, నవగ్రహాల, అష్టదిక్పాలకుల, పలువురు దేవతామూర్తుల విగ్రహాలు, తపోభూమి తదితరాలన్నీ ఉండగా ఇదే ప్రాంగణంలో చదువుల తల్లి సరస్వతీదేవి ఆలయాన్ని కూడా నిర్మించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఖమ్మం జిల్లా బాసరలో మాత్రమే సరస్వతీదేవి ఆలయం ఉండగా ఆత్మకూరులో కూడా నిర్మించగా రెండవదిగా ఉండసాగింది. అయితే రాష్ట్రం విడిపోవడంతో బాసర తెలంగాణాలోకి పోగా ఆంధ్రప్రదేశ్‌లోని ఆత్మకూరు సరస్వతీదేవి ఆలయం రాష్ట్రంలోనే ఏకైకంగా కొనసాగుతుంది. ఈ ఆలయం కేవలం 14గంటలల్లోనే నిర్మించి అనంతరం మరింతగా వృద్ధి చేశారు. ఆలయంలో అమ్మవారికి నవరాత్రి సందర్భంగా రోజుకొక అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర భక్తులు ఆలయంలోని అమ్మవారిని సందర్శించుకుంటుంటారు. ఇక్కడే పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం గావిస్తుంటారు. ఋగ్వేదంలో సరస్వతీదేవి గంగాదేవిగా ఖ్యాతిగాంచిందని, వేదకాలానంతరం సరస్వతీదేవిగా రూపాంతరం చెంది సంగీత, సాహిత్య దేవతగా ప్రసిద్ధి గాంచిందని చెబుతుంటారు. హిందూ సాంప్రదాయంలో ఆ తల్లి సృజనాత్మకవిద్య, విజ్ఞానం, చైతన్యం, సంగీత, సాహిత్య కళలకు , శక్తికి దర్పంగా విరాజిల్లుతోంది. సరస్వతీదేవిని జ్ఞానం కోసమేకాకుండా మోక్షం ప్రసాదించే అధ్యాత్మికజ్ఞానసముపార్జనకు నెలవుగా పరిగణిస్తుంటారు. వేదాలకు తల్లిగా కూడా పరిగణిస్తుంటారు. అలాంటి చదువులతల్లి సరస్వతీదేవి ఆలయం ఆత్మకూరులోని కాశీనాయన ఆశ్రమంలో భక్తులు నిర్మించగా దినదినాభివృద్ధి చెందుతూ విశేషాదరణతో విరాజిల్లుతోంది.

# సద్వినియోగం కాని పాఠశాల వంటగదులు,మరుగుదొడ్లు నాడు...





## -వినియోగంలోకిరావాలని నేడు....

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలంలో గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మించిన వంటగదులు, మరుగుదొడ్లు, కొళాయిలు, ఇ-టాయిలెట్లు ఏమాత్రం సద్వినియోగం కాలేదు. మరి నాడునేడులో నిర్మించే వంటగదులు, మరుగుదొడ్లునైనా వినియోగంలో ఉంచుతారా అనేది చూడాల్సి ఉంది. ఆత్మకూరు ప్రాంతంలో అనేక భవనాలు లక్షలవ్యయంతో నిర్మించడం , వాటిని వినియోగంలోకి తేకుండా వదిలేయడం, కొన్ని అవసరమైన వాటికి భవనాలు పనులు ప్రారంభించి అర్ధంతరంగా నిలిచిపోవడం పరిపాటిగా ఉంది. మరి నాడునేడు అంటూ నిర్మించే భవనాలు,వంటగదులు,టాయిలెట్లు అయినా వినియోగంలోకి తెస్తారా అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో నిర్మించిన మరుగుదొడ్లు, వంటగదులు,కొళాయిలు ఏమాత్రం వినియోగంలో లేకుండా కన్పిస్తుండేవి. తాళాలు వేయబడి, శిథిలమై కన్పిస్తుండేవి. కొన్నిచోట్ల అరాకొరా నిర్మాణాలతో దర్శనమిస్తుండేవి. కొళాయిల కోసం నిర్మించిన దిమ్మెలు దిష్టిబొమ్మల్లాగా కన్పిస్తుండేవి. ఈనాటికీ వాటి పరిస్థితి అదేమాదిరిగా ఉంది. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అమలులో ఉన్న విషయం విధితమే. తొలుత ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మాత్రమే మధ్యాహ్నభోజనం అమలుకాగా అక్కడంతా వంటగదులు నిర్మించారు. కొంతకాలానికి ఉన్నత పాఠశాలల్లో కూడా మధ్యాహ్నభోజనం అమలులోకి రాగా చాలాకాలం తరువాత అక్కడ వంటగదులు నిర్మించారు. ఆత్మకూరు పట్టణంలోని ఈస్ట్, వందూరుగుంట, ఉర్దుబాలుర, ఏసిఎస్ఆర్‌కాలనీ, జ్యోతినగర్, టెక్కా, మండలంలోని అశ్వనీపురం ఉర్దు, కొత్తపాళెం, గొల్లపల్లి, నెల్లూరుపాళెం మెయిన్, రావులకొల్లు, టి.ముస్తాపురం, వెంకట్రావుపల్లి ఎస్‌టి, వెన్నవాడ ఎస్‌సి పాఠశాలలకు తొలుత వంగటదులు లేకపోగా అనంతరం మంజూరయ్యాయని చెబుతుండేవారు. కరటంపాడు, సాతానుపల్లి, మహిమలూరు, కనుపూరుపల్లి, రామస్వామిపల్లి, ఆరవేడు, తదితర గ్రామాల్లో వంటగదులు మంజూరై పనులు ప్రారంభించినా పూర్తిచేయకుండా ఏళ్ళతరబడి దర్శనమిస్తున్నాయి. పాఠశాలల్లో నిర్మించిన వంటగదులు, మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉంటుండే విషయం అందరికీ తెల్సిందే. మధ్యాహ్నభోజనం అమలులో ఉంటే తాగునీటి కొళాయిలు కూడా నిరుపయోగంగా ఉనండడంతో అందరూ ఇళ్ళ నుండి తాగునీరు తెచ్చుకుంటూ ఇబ్బందిపడుతుండేవారు. లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన వంటగదులు, మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉండగా నాలుగేళ్ళ క్రితం ఇ-టాయిలెట్స్‌ను నిర్మించారు. వాటిని కూడా వినియోగించకుండానే నిరుపయోగమయ్యాయి. కాగా నేటి ప్రభుత్వం నాడునేడు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో అధికవ్యయంతో మౌళికవసతులు కల్పిస్తుండగా అందులో మరుగుదొడ్లు, వంటగదులు కూడా ఉన్నాయి. మరి వాటినైనా వినియోగంలోకి తెస్తారా అనేది సందేహమే అయినా చూడాల్సి ఉంది.

# ఎస్సీ..ఎస్టీ..అట్రాసిటీయాక్ట్1989.

**నెల్లూరు (మేజర్ న్యూస్).** **రాజ్యాంగంలో ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం నిషేధం. దీనికి అనుగుణంగా పార్లమెంట్ 1955లో అంటరానితనం నిషేధ చట్టం రూపొందించింది. ఈ చట్టాన్ని 1976లో పౌరహక్కుల చట్టంగా మార్చారు. ఈ చట్టం కేవలం అంటరానితనాన్ని గురించి మాత్రమే ప్రతిపాదించింది. అంతేకాక అంటరానితనాన్ని పాటించినా, ప్రోత్సహించినా విధించే శిక్షలు ఈ చట్టంలో అతి తక్కువగా ఉన్నాయి.**

ఈ చట్టం ప్రకారం కనీస శిక్ష 30 రోజులు జైలు లేదా రూ. వంద జరిమానా లేదా రెండూ. గరిష్ఠంగా శిక్ష ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ. 500 జరిమానా లేదా రెండూ నిర్దేశించిన శిక్షలు తక్కువగా ఉండటంతో అంటరానితనం తగ్గలేదు. పైగా వేధింపులు పెరిగాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని 1989 సెప్టెంబర్ 11న ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టాన్ని రూపొందించారు. దీని ప్రకారం ఎస్సీ, ఎస్టీలపై... ఎస్సీ, ఎస్టీలు కానివారు చేసే వేధింపులు శిక్షార్హమైన చర్యగా పరిగణించారు.

**చట్టంలో పేర్కొన్నప్రధానాంశాలు......**

1. ఎస్సీ, ఎస్టీలపై జరిగే చిన్న నేరాలు వాటి కి శిక్షలు
2. ఎస్సీ, ఎస్టీలపై జరిగే పెద్ద నేరాలు వాటికి శిక్షలు
3. ప్రత్యేక న్యాయస్థానాలు
4. ఈ చట్టం అమలు ప్రభుత్వ బాధ్యత

చిన్ననేరాలు – శిక్షలు....

ఈ చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీలు కానివారు ఎస్సీ, ఎస్టీలపై కింద పేర్కొన్న ఆకృత్యాలకు పాల్పడితే వాటిని చిన్న నేరాలుగా పరిగణించి శిక్షిస్తారు.

తినకూడని పదార్థాలు తినాలని, తాగకూడని పదార్థాలు తాగాలని బలవంతం చేయడం. కులం పేరుతో అవమానించడం ఇళ్లలో చెత్తచెదారాలను పారబోయడం

ఇంటి నుంచి నెట్టివేయడం ఆస్తులను ఆక్రమించుకోవడం

బేగార్ లేదా వెట్టిచాకిరి చేయించడం అభిష్టానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని బలవంతం చేయడం ఎస్సీ, ఎస్టీ మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడటం ఎస్సీ, ఎస్టీలు ఉపయోగించే చెరువులు, బావులు, రిజర్వా యర్లు, కాలువలను కలుషితం చేయడం. బహిరంగ ప్రదేశాల్లో ప్రవేశంపై నిషేధం విధించడం పై నేరాలకు పాల్పడితే కనీసం 6 నెలల నుంచి గరిష్ఠంగా ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించవచ్చు. లేదా రూ.2,500 నుంచి 25,000 వరకు జరిమానా లేదా రెండూ కలిపి విధించవచ్చు.

**పెద్దనేరాలు – శిక్షలు....**

కింద పేర్కొన్న చర్యలను ఈ చట్టం ప్రకారం నేరంగా పరిగణించి శిక్ష విధిస్తారు. మరణశిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్ష పడే అవకాశం ఉన్న తప్పుడు కేసులు బనాయించడం, అటువంటి కేసుల్లో సాక్ష్యం చెప్పడం. అది తప్పుడు కేసు అని కేసు పరిశీలనలో ఉండగా నిరూపితమైతే కేసు పెట్టినవారికి, సాక్ష్యం చెప్పినవారికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తారు. ఒకవేళ మరణశిక్ష విధించిన తరవాత తప్పుడు కేసు అని నిరూపితమైతే కేసు పెట్టినవారికి, సాక్ష్యం చెప్పినవారికి మరణశిక్ష విధిస్తారు. ఏడేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉన్న తప్పుడు కేసు పెట్టినా లేక ఆ కేసులో సాక్ష్యం చెప్పినా అలాంటివారికి 6 నెలల నుంచి ఏడేళ్ల వరకు జైలుశిక్ష, రూ. 25,000 జరిమానా విధించవచ్చు.ఎస్సీ, ఎస్టీ ఇళ్లకు ఆకతాయితనంగా నిప్పుపెట్టినా, వారి ఇళ్లపై పేలుడు పదార్థాలు విసిరినా 6 నెలల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష రూ. 25000 వరకు జరిమానా విధించవచ్చు. ఆకతాయి చర్య వలన సంబంధిత నివా సం పూర్తిగా నాశనమైతే రూ.2,50,000 వరకు జరిమానా లేదా యావజ్జీవ కారాగార శిక్ష కూడా విధించవచ్చు.

ఒక ప్రభుత్వోద్యోగి ఈ చట్టంలో పేర్కొన్న నేరాలకు పాల్పడితే ఆ నేరానికి సంబంధించిన శిక్షతో పాటు అధనంగా ఏడాది జైలు శిక్ష విధిస్తారు. ఒక ప్రభుత్వోద్యోగి సమక్షంలో వేధింపులు జరుగుతుండగా దానిని నివారించడానికి ప్రయత్నించకపోతే 6 నెలల నుంచి ఏడాది వరకు జైలు శిక్ష విధించవచ్చు.

ఒక వ్యక్తి ఈ చట్టం ఆధారంగా శిక్షకు గురైన తరవాత కూడా అదే నేరానికి పాల్పడితే ఆ నేరానికి సంబంధించిన గరిష్ట శిక్షతో పాటు అదనంగా ఏడాది జైలుశిక్ష విధిస్తారు. వేధింపులకు పాల్పడిన ఒక నేరస్థుడు శిక్ష అనుభవించిన తరవాత తిరిగి వేధింపులకు పాల్పడతాడని భావిస్తే ఆ వ్యక్తిని ఆ ప్రాంతం నుంచి మూడు సంవత్సరాల వరకు బహిష్కరించవచ్చు. ఈ సమయంలో అతడు ఆ ప్రాంతం లోకి ప్రవేశించే ప్రయత్నం చేస్తే ఏడాది జైలు శిక్ష, బహిష్కరణ కాలాన్ని పొడిగిస్తారు.




**ప్రత్యేక న్యాయస్థానాలు......**

చట్టంలో పేర్కొన్న నేరాలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేయవచ్చు. వాటి ఏర్పాటుకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించాలి. కొన్ని సందర్భాల్లో అవసరమైతే జిల్లాల్లో ఉండే సెషన్స కోర్టులనే ప్రభుత్వం ప్రత్యేక కోర్టులుగా ప్రకటించవచ్చు. ఈ సెషన్స కోర్టుల్లో బాధితుల తరఫున వాదించడానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలి. అతడికి అడ్వకేట్‌గా కనీసం ఏడేళ్లు అనుభవం ఉండాలి. ఈ చట్టం కింద నమోదైన కేసులను స్పెషల్ కోర్టులు రెండు సంవత్సరాల లోపు పరిష్కరించాలి.

**ప్రభుత్వ బాధ్యతలు**

ఈ చట్టాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కింది చర్యలు చేపట్టాలి......

వేధింపులు తరచూ జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో వేధింపుల నివారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి. దానికి జిల్లా మేజిస్ట్రేట్ లేదా కలెక్టర్ లేదా డిఎస్‌పి అధ్యక్షుడిగా వ్యవహరించాలి.

బాధితులకు ఉచిత న్యాయసహాయం అందించే ప్రక్రియలో భాగంగా కోర్టు ఖర్చులే కాకుండా కోర్టుకు వచ్చి వెళ్లడానికి టి.ఎ, డి.ఎ చెల్లించాలి. ఈ ఖర్చులను బాధితుడి తరఫున సాక్షికి కూడా చెల్లించాలి.

ఈ చట్టం ఆధారంగా నమోదయ్యే కేసులను పరిష్కరించడానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలి. వాటిలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలి. ఈ చట్టంపై అవగాహన కల్పించడానికి విస్తృత ప్రచారం చేపట్టాలి. ఈ చట్టం అమలు జరుగుతున్న తీరుపై వార్షిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలి. కేంద్రం ఆ నివేదికను పార్లమెంట్‌కు సమర్పిస్తుంది.

**చట్టంబిఅమలవుతున్న తీరు.....**

1990 జనవరి 30 నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చింది. ఇది దేశవ్యాప్తంగా అమలవుతుంది. కానీ, జమ్మూ కశ్మీర్‌కు వర్తించదు.(ప్రస్తుతం వర్తిస్తుంది) దీని అమలుకు సంబంధించిన సమగ్ర నియమాలను కేంద్ర ప్రభుత్వం 1995 మార్చి 31న ప్రకటించింది. చట్టాన్ని రూపొందించింది కేంద్ర ప్రభుత్వమైనా, దానిని అమలుచేసే బాధ్యత మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఉంటుంది.

**అమలులో సానుకూల అంశాలు.**

**నిధులబికేటాయింపు.....**

కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలుచేయడానికి రాష్ట్రాలకు గ్రాంట్లు ఇస్తుంది. ఈ చట్టం అమలు చేయడానికి ఉన్న పాలన, న్యాయ యంత్రాంగాలను బలోపేతం చేయటానికి ఈ నిధులు ఉపయోగించాలి. దీనికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు నిరంతరం పెరుగుతూ ఉన్నాయి.

ఉదా: 2004–05 ఆర్థిక సంవత్సరంలో రూ. 35 కోట్లుగా ఉన్న బడ్జెట్ 2007–08 నాటికి రూ. 38 కోట్లకు పెరిగింది.

కేసుల నమోదు: గడచిన ఐదేళ్లలో ఈ చట్టం కింద నమోదయ్యే కేసుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది.

ప్రత్యేక సెల్స్: ఈ చట్టం అమలు, పర్యవేక్షణకు స్పెషల్ సెల్స్ కూడా ఏర్పాటయ్యాయి. ప్రస్తుతం 17 రాష్ట్రాల్లో వీటిని ఏర్పాటు చేశారు.

సున్నితప్రాంతాలగుర్తింపు.....

ఆకృత్యాలు విస్తృతంగా జరిగే అవకాశం ఉన్న సున్నిత ప్రాంతాలను 10 రాష్ట్రాల్లో గుర్తించారు.

**స్పెషల్‌కోర్టులు.....**

దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఈ చట్టం ద్వారా నమోదైన కేసులను పరిశీలించడానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేశారు. ప్రతికూల అంశాలు......

ఈ చట్టాన్ని అమలు చేయడానికి కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నప్పటికీ ఎస్సీ, ఎస్టీలపై వేధింపులు తగ్గ లేదు. కర్ణాటకలోని కోలార్ జిల్లాలోని కంబాలపల్లె గ్రామంలో ఒక దళిత కుటుంబాన్ని సజీవ దహనం చేసిన సంఘటన, బీహార్‌లో రణ్‌వీర్ సేన దళితులపై చేసిన ఊచకోత ఘటనలు ఈ వాస్తవాన్ని నిరూపిస్తున్నాయి.

**కారణాలు.....**

ఫిర్యాదులు తీసుకోవడానికి పోలీసులు ఆసక్తి చూపడం లేదు, కొన్ని సందర్భాల్లో పోలీసులు ఫిర్యాదుదారులపైనే తప్పుడు కేసులు పెడుతున్నారు. లేదా బూటకపు ఎనకౌంటర్లు జరుగుతున్నాయి.

ఎస్సీ, ఎస్టీల్లో ఉన్న పేదరికం కారణంగా వారు ఇంకా వెట్టిచాకిరి చేస్తూనే ఉన్నారు. అక్కడ వేధింపులకు గురైనా తమ యజమానులపై ఫిర్యాదు చేస్తే ఉపాధి కోల్పోతా మనే భయంతో ఫిర్యాదు కూడా చేయడం లేదు.

చట్టం అమలు విషయంలో బ్యూరోక్రాట్లలో నెలకొన్న నిర్లిప్తత వలన కూడా చట్టం సరిగా అమలుకావడం లేదు. కొన్ని సందర్భాల్లో ఉన్నత కులస్థులతో కుమ్మక్కై దళితులకు, గిరిజనులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు.

అనే స్వచ్ఛంద సంస్థ చేసిన అధ్యయనం ప్రకారం వెట్టిచాకిరిలో నిమగ్నమైన వేలమంది దళిత మహిళలు తమ యజమానుల చేతుల్లో లైంగిక దోపిడికి గురవు తున్నా, ఫిర్యాదు చేసే ధైర్యం చేయలేకపోతున్నారు.

73వ రాజ్యాంగ సవరణతో ఎస్సీ, ఎస్టీ మహిళలు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందారు. వీరు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఉన్నత కులాలు చేసే తప్పుడు ఫిర్యాదులతో అధికారం కోల్పోతున్నారు.

దళిత సమస్యలపై విస్తృత రచనలు చేసిన పి. సాయినాథ్ అనే జర్నలిస్ట్ ప్రకారం ఎస్సీ, ఎస్టీలపై వే2ధింపులు వేల సంవత్సరాలుగా భారతీయ సమాజంలో ఒక దుస్సాంప్రదాయంగా, దురాచారంగా కొనసాగుతోంది. ఒకే చట్టంతో ఈ వేధింపులను అణిచివేయడం కుదరదు.

కొన్ని సందర్భాల్లో ఈ చట్టం ఆధారంగా ఏర్పాటైన స్పెషల్ కోర్టు న్యాయమూర్తులే కేసులను ఉపసంహరించు కోవాలని బాధితులపై ఒత్తిడి తెస్తున్నారు.

ఉదా: కర్నూలు సెకండ్ అడిషనల్ సెషన్స కోర్టుకు చెందిన ఒక న్యాయవాది ఈ చట్టం ఆధారంగా నమోదైన 40 కేసులను ఐపిసి కేసులుగా మార్చడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

ప్రభుత్వాలే కుల స్వభావం కలిగి ఉండటంతో ఈ చట్టం అమలును అనుమానించాల్సి ఉంటుంది.

కొన్ని రాష్ట్రాల్లో వేధింపులకు సంబంధించిన ఇతర చట్టాల లోపాలతో కూడా చట్టం సమర్థంగా అమలు కావడం లేదు.

ఉదా: ఏపీ దేవదాసి నిషేధ చట్టం– 1988, కర్ణాటక దేవదాసి నిషేధ చట్టం–1982. ఈ రెండు చట్టాల్లోనూ దేవదాసిలనే నేరస్తులుగా పరిగణిస్తారు.

2007 జూన 14, 15 తేదీల్లో వివిధ రాష్ట్రాల సోషల్ వెల్ఫేర్ కార్యదర్శుల సమావేశంలోనూ, 2008 జనవరి 28న హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ, మధ్యప్రదేశ, మహారాష్ట్ర, తమిళనాడు, పాండిచ్చేరి, అండమానలలో ఈ చట్టం అమలు తీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలోనూ ఈ చట్టాన్ని మరింత సమర్థంగా అమలు చేయడానికి కొన్ని మార్గదర్శక సూత్రాలను సూచించారు. అవి..

ప్రతి ప్రభుత్వోద్యోగికి వేధింపుల నివారణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.

యుపిఎస్‌సి, ఎస్‌ఎస్‌సి నిర్వహించే అన్ని రకాల పోటీ పరీక్షల సిలబస్‌లో ఈ చట్టం గురించి వివరించే అధ్య యనాన్ని తప్పనిసరిగా చేర్చాలి. వేధింపుల నివారణకు ఎనజిఒలను ప్రోత్సహించాలి.

కులాంతర వివాహాలకు రూ.50,000 ఇంటెన్సివ్‌గా ఇవ్వాలి. ఇందులో 50 కేంద్ర ప్రభుత్వం భరించాలి. ఇప్పటికే గుజరాతలో రూ.50,000, గోవాలో రూ. లక్ష,

ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో రూ. 10,000 ఇస్తున్నారు.

వేధింపుల నివారణ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నవారికి రాష్ట్రస్థాయిలో కూడా అవార్డులు ఇవ్వాలి. 2006 నుంచి ఈ విధానం జాతీయ స్థాయిలో అమలవు తోంది. ఇందులో భాగంగా వ్యక్తిగత రివార్డు రూ.2 లక్షలు, ఎన్జిఒ రివార్డు రూ.5 లక్షలు జాతీయస్థాయిలో ఇస్తారు.

నేషనల్ కాంపెయింగ్ ఆన్ దళిత రైట్స్ వంటి స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలను మరింత విస్తరింపచేయాలి.

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంలోని వివిధ కఠిన నిబంధనలను సడలిస్తూ గతంలో ఇచ్చిన తీర్పుపై సమీక్ష కోరుతూ కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు అంశాలవారీగా అనుమతించింది. ఈ మేరకు తన మునుపటి తీర్పును రద్దు చేసింది.

జస్టిస్ అరుణ్ మిశ్రా నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం గత ఏడాది ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ "సర్వోన్నత న్యాయస్థానం ఎలాంటి మార్గదర్శకాలనూ రూపొందించజాలదు, అది చట్టసభల పని" అని వ్యాఖ్యానించింది.

ఈ సందర్భంగా జస్టిస్ అరుణ్ మిశ్రా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం "చట్టసభలు చేయలేకపోయిన పనులను న్యాయస్థానం చేయద"ని తన తీర్పులో పేర్కొంది.

"ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారు ఇప్పటికీ వివక్షకు, దూషణలకు గురవుతున్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న కారణంతో ఆ చట్టాన్ని నీరుగార్చడం తగదు" అని ధర్మాసనం ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.

2018 మార్చి 20న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మంగళవారం(01.10.2019) త్రిసభ్య ధర్మాసనం పక్కనపెట్టింది. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కిం%ా